www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025

5

కాకినాడ

కిశోర వికాసం పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-కాకినాడ

బాలికల రక్షణ, వారి అభివృద్ధి ముఖ్య లక్ష్యాలుగా చేపట్టిన కార్యక్రమమే కిశోరి వికాసం అని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలియజేశారు. గురువారం ఆయన కిశోరి వికాసంపై సమ్మర్ క్యాంపైన్ నిర్వహణకు సంభందించి ప్రచురించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిశోరి వికాసం ద్వారా బాలికలు అందరిలోనూ విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశు భ్రత తదితర 12 అంశాలపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. వేసవి సెలవులలో బాలికలు సోషల్ మీడియాకు ప్రభావితులు కాకుండా, వివిధ అంశాలతో కుడిన అవగాహన కార్యక్రమాలను మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహింస్తారని తెలిపారు.

అరుణ పతాక రెపరెపలు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జిల్లావ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సుందరయ్య భవన్‌లో గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు పతాకాన్ని ఆవిష్కరించారు. కె.వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేష బాబ్జి మేడే విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో జి.బేబీరాణి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, వర్మ, సిహెచ్.రమణి, మలకా రమణ, మేడిశెట్టి రమణ, ఎన్.సూర్యనారాయణ, రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం సుందరయ్య జన్మదినం సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేష బాబ్జి జండా ఎగరవేశారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, ఎపి ఎమ్మెస్ఆర్‌యు నాయకులు వర్మ పాల్గొన్నారు. అనంతరం సిఐటియు ఆఫీసు నుంచి ఇంద్రపాలెం లాకుల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ మీదుగా సుందరయ్య భవనం వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, అప్పారావు, శ్రీనివాస్, అంగన్వాడీ నాయకులు రమణమ్మ, జ్యోతి, రమ, ఆశా నాయకులు, సిహెచ్.వేణి, ఎం.నాగలక్ష్మి, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, కృష్ణ, శ్రీను, సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు రవి చక్రవర్తి, నగేష్, వరహాలు బాబు, రవి శ్రీనివాస్, కెఎంఎంఆర్.ప్రసాద్, వర్మ, రాజేంద్రప్రసాద్, సూర్యనారాయణ, ఆఫీస్ కార్యదర్శి రాణి, అమత, విద్య పాల్గొన్నారు.

టిడిపి జిల్లా కార్యాలయంలో ఎంఎల్ఎ వనమాడి కొండబాబు జెండాను ఆవిష్కరించారు. పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు గదుల సాయిబాబా, మల్లెపూడి వీరు, తుమ్మల రమేష్, చింతలపూడి రవి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ చీడిగ నేరెళ్ళమ్మ గుడి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల్లో కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జంగా రాధాకృష్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాసంఘాల కన్వీనర్ జుత్తుగ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, అంకం సుబ్రహ్మణ్యం, లోవరాజు, లక్ష్మీ కుమారి, కామేశ్వరి, విజయలక్ష్మి, అనంతలక్ష్మి, ప్రేమ్ కుమార్, నాగేంద్ర, నవీన్, పి.నాగేశ్వరరావు, ఏడుకొండలు, ఆంజనేయులు, సత్తిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

తూరంగి మెయిన్ రోడ్‌లో సిపిఎం వ్యవస్థాపక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రథమ కార్యదర్శి ఇనుగంటి నారాయణరావు, తొలితరం మహిళా ఉద్యమ నేత ఇనుగంటి రామతులసమ్మ, సాకా వెంకట్రావు, ఉపాధ్యాయ ఉద్యమ నేత గుండపు చిట్టియ్య స్మారక స్థూపాన్ని సీనియర్ కార్మిక నాయకులు కర్రి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అమరుల చిత్రపటాల శిలాఫలకాలకు సిపిఎం సీనియర్ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, కాలెపు వీరబాబు, కె.కృష్ణాజీరావు, శీరం సూర్యనారాయణ, అంకం సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుందరయ్య భవన్ కార్యాలయ కార్యదర్శి కె.వీరబాబు అధ్యక్షతన సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడారు. నాయకులు పద్మనాభం, ప్రసాద్, కె.దుర్గాభవాని, విజయ, సిహెచ్‌వి.రమణ, జయప్రకాష్ నారాయణ జోగ అప్పారావు పాల్గొన్నారు.

వలసపాకలలో సుందరయ్య కాలనీ, బిసి కాలనీ, రమణయ్యపేట, వాకలపూడి, సూర్యారావుపేట, తమ్మవరం, తిమ్మాపురం మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడారు. నాయకులు అంబటి రామకృష్ణ, ఆత్మూరి వి.కృష్ణాజీ, పంతాడి నూకరాజు, అంగడి శ్రీను, సంగీతరావు, దుర్గాప్రసాద్, దడాల ఆదర్శ కార్తిక్, రాంబాబు, సింహాద్రి, సాల్మన్ రాజ్, గోవిందు, సురేష్, రామకష్ణ, నూకరాజు, రాము, రాజేశ్వరి, దేవి, సింహాద్రి, రవి, రమణారెడ్డి, వెంకటరమణ, నాగేశ్వరరావు అంగన్వాడి, ఆశ, పంచాయతీ, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి సిఐటియు ఆధ్వర్యంలో ఆశ, అంగన్వాడీ, భవన నిర్మాణ, యానిమేటర్లు, విద్యుత్ కార్మికులు కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా కేంద్రం సిపిఎం నాయకురాలు కె.బేబీ రాణి కొత్తపల్లి ఊర చెరువు సెంటర్, తాసిల్దార్ కార్యాలయం సమీపము వద్ద సిఐటి జెండాలను ఆవిష్కరించారు. తహశీల్దారు కార్యాలయం నుండి ఉప్పాడ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, నాయకులు కె.నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ మండల కార్యదర్శి సిహెచ్.సాంబశివ కుమార్, వివిఎస్.నారాయణ, సిహెచ్.చిన్ని, గంగ బాబు, పి.విజయ కుమార్, డి.సోమరాజు, ఏ.సుబ్రహ్మణ్యం, ఏ.వాసు, వి.గంగాధర్, ఎం.సుబ్రహ్మణ్యం, ఎం.ఆశాజ్యోతి, డి.పద్మ పాల్గొన్నారు.

శంఖవరం కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్ ఆధ్వర్యంలో నెల్లిపూడిలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు వి.ఏసుబాబు, సత్తిబాబు జెండా ఆవిష్కరించారు. పి.సతీష్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో ఎం.రాజశేఖర్ మాట్లాడారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. బుల్లెమ్మ, భద్రరావు, పాల్గొన్నారు.

కరప స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి సిఐటియు ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాల నాయకులు ర్యాలీ నిర్వమించారు. జిల్లా ప్రజాసంఘాల నాయకులు సిహెచ్.రమణి, భవన నిర్మాణ కార్మికులు అధ్యక్షుడు నక్కా సత్తిబాబు పి.వీరవేణి, ఎం.వరలక్ష్మి, ఆర్.వెంకటలక్ష్మి, నక్కా సత్తిబాబు, కసిలంక పండు, వేపకాయల సుబ్రమణ్యం, దాసరి స్వామి, సత్య, విజయ కుమారి, శివ దుర్గ పాల్గొన్నారు.

ఏలేశ్వరం క్వారీ లారీ వర్కర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ భవనం నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నేత ఎం.అంజయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, అంగన్‌వాడీ నాయకులు కె.సునీత, ఎన్.అమలావతి, పి.నూకరత్నం, జె.రాణి, పి.దుర్గ, సూర్య కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.గంగాభవాని, రౌతు సత్యనారాయణ, మాసా రామారావు, పెద్దపాటి గురవయ్యమ్మ, గండి వెంకట్రావు పాల్గొన్నారు.

పిఠాపురం నండూరి ప్రసాద రావు భవన్, ఉప్పాడ బస్టాండ్ సెంటర్, రామా టాకీస్ గాంధీ బొమ్మ సెంటర్, జగ్గయ్య చెరువు ప్రాంతాల్లో పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్ కుమార్, నాయకులు కె.చిన్న, కె.విశ్వనాథం, కోనేటి రాజు, కె.నాగేశ్వరరావు, డి.సత్యనారాయణ, పి.వీరబాబు, పి.చిరంజీవి, జి.వీరబాబు, రామన్న రాజు, సత్య శ్రీనివాస్, నూతాటి కృష్ణ, అప్పన్న బాబు, పి.సత్యనారాయణ, ఎస్.సత్తిబాబు, నాగేశ్వరరావు, పి.అప్పారావు, మణి, నాగు, బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. మల్లం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.సింహాచలం, దడాల నాగ వెంకటలక్ష్మి, మామిడి ఆశీర్వాదం, బండ విజయబాబు, పి.నాగభూషణం, పి.సత్యనారాయణ, శ్రీను, నాగబాబు, ఎన్.లచ్చ బాబు పాల్గొన్నారు.

గండేపల్లి సిఐటియు జిల్లా కార్యదర్శి ఇ.చంద్రావతి గండేపల్లిలో పతాకాన్ని ఆవిష్కరించరాఉ. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎరకరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పద్మ, శాంతి పాల్గొన్నారు

సామర్లకోట జి.రాగంపేట రోడ్‌లో ఐఎంఎఫ్ఎల్ డిపో వద్ద, స్థానిక మెహర్ కాంప్లెక్స్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద, బళ్ల మార్కెట్, సంగీతరావుపేట, గణపతి నగరం ప్రాంతాల్లో పతాకాలను ఆవిష్కించరాఉ. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిఐటియు మండల అధ్యక్షుడు బాలం శ్రీనివాస్ మాట్లాడారు. వి.ఎస్తేర్‌రాణి, టి.నాగమణి, ఎస్‌కె.ఫాతిమా, హమాలీస్ యూనియన్ అధ్యక్షుడు విశ్వనాథుల అప్పలరాజు, ఉపాధ్యక్షులు బుర్రె ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అమలకంటి సోమేశ్వరరావు, సహాయ కార్యదర్శి బైరెత్తి సూర్య సత్యనారాయణ, కోశాధికారి నక్కా నాగేశ్వరావు, సభ్యులు విప్పర్తి కొండలరావు, కుంద్రపు దుర్గా ప్రసాద్, పెంకే ఏడుకొండలు, యాంద్రపు శ్రీనివాస్, వెన్నెల గోవింద్, ఉండవల్లి సతీష్, బిక్కిన శ్రీనివాసు, బొడ్డు వెంకటేష్, ప్రకృతి ఈశ్వరరావు, పెనుపోతుల సత్తిబాబు, దుప్పట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరణం శ్రీనివాసరావు, కరణం సత్యనారాయణ, సిఐటియు నాయకులు బాలం సత్తిబాబు, కరణం గోవిందరాజు, భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, కారుదర్శులు బాలం హరిబాబు, చల్లా మహేష్, దారబాని కృష్ణ, యువరాజు, వీరబాబు, కాళ్ల లోవబాబు పాల్గొన్నారు. పిఠాపురం రోడ్డులో అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

రౌతులపూడి మండల కేంద్రంలో ఆకుల సత్యనారాయణ, రాజేశ్వరి జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడారు. యుటిఎఫ్ నాయకులు కొరుప్రోలు హరిబాబు, నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటిపల్లి ఆనంద్, పైల నాగన్న దొర యుటిఎఫ్ నాయకులు సింహాచలం న్నారు

కాజులూరు ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మేడేలో ప్రసంగించారు. పి.సత్య దుర్గ. జి.సత్యవేణి, ఎం.సుమలత, జి.లావణ్య, పి.బుజ్జమ్మ, కె.అనుమావతి, ఎస్.మంగాదేవి, జి.మంగాదేవి, బి.భాగ్యవతి, వి.చెన్న కేసరి పాల్గొన్నారు.

గొల్లప్రోలు రెవెన్యూ, మండల కార్యాలయాల వద్ద పతాకాలు ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కన్వీనర్ ఓరుగంటి నందీశ్వరుడు, యుటిఎఫ్ నాయకులు పద్మనాభం, అనిశెట్టి సీతారామరాజు, ఎంవి.సత్యనారాయణ, ఒ.పాపారావు పాల్గొన్నారు

పెద్దాపురం పట్టణంలో సిపిఎం, సిఐటియు కార్మిక సంఘాలతో ప్రదర్శన నిర్వహించారు. యాసలపు సూర్యారావు భవనం వద్ద చింతల సత్యనారాయణ, వినాయకుడి గుడి సెంటర్లో రాజమంద్రపు రామారావు, మున్సిపల్ సెంటర్లో వర్రె గిరిబాబు, బయలపూడి నూకరాజు, వడ్డి సత్యనారాయణ, నాగమణి, బండారు రామకృష్ణ, గరికపాటి పెంటయ్య పతాకాలను ఆవిష్కరించారు. జి.రాగంపేట, పులిమేరు, వడ్లమూరు, గోరింట, చంద్రమాంపల్లి, దివిలి, తాటిపర్తి చదలాడ, ఉలిమేశ్వరం, మర్లావ, కాండ్రకోట, కట్టమూరు, కానూరు, కొండపల్లి, ఆర్‌బి కొత్తూరు, బి.పట్నంలో పతాకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో నీలపాల సూరిబాబు, దారపురెడ్డి క్రాంతి కుమార్, గడిగట్ల సత్తిబాబు, దాడి బేబీ, గంగాధర్, రాజు, రవి, భాష, సుధాకర్, గంగా, శ్రీను, రవణ, అప్పారావు, సుబ్బలక్ష్మి, సావిత్రి, అప్పన్న, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు భూసాల శ్రీను జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. అల్లాడి లక్ష్మి, జి.రమాదేవి, గంజి కామేశ్వరరావు, బాలాజీ, రాజు, యుటిఎఫ్ నాయకులు రామాలింగేశ్వరరావు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు మాట్లాడారు. 4 రోడ్ల వరకూ ర్యాలీ నిర్వహించారు. రత్నం, భవనిర్మాణ కార్మికులు జీవా, డ్వాక్రా యానిమేటర్లు శ్రీదేవి, రాణి, యుటిఎఫ్ నాయకులు ఆర్.శ్రీనివాస్, ఎవివి.రమణ పాల్గొన్నారు.

కోటనందూరు యుటిఎఫ్ అధ్యక్షుడు దాడి గోవిందు, సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ, ఆటో యూనియన్ నాయకుడు ఎం.బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి కోటనందూరు ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరియా రత్నం, నూకరాజు, వెంకట లక్ష్మి, యేసు రత్నం, నూకరాజు, శ్రీను, నాగలక్ష్మి, అమ్మాజీ, అపర్ణ, సత్యవతి, సూరిబాబు, బాబ్జి, కుసుమ పాల్గొన్నారు.

తాళ్లరేవు తహశీల్దార్ కార్యాలయం నుంచి సంతపేట సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, బీర సత్తిబాబు, కె.రత్నకుమారి, ఎన్.మంగామణి, కె.ఈశ్వరీబాయి, డి.గోవిందమ్మ, ఆర్.నాగలక్ష్మి, పి.అనంతలక్ష్మి, జి.శ్రీదేవి, ఎం.వెంకటలక్ష్మి, పాల్గొన్నారు

కాకినాడలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

కాకినాడ రూరల్‌లో..

ఏలేశ్వరంలో..

రౌతులపూడిలో..

ప్రత్తిపాడులో..

కాకినాడ సుందరయ్య భవన్‌లో పతాకావిష్కరణ

పిఠాపురంలో..

సామర్లకోటలో..

శంఖవరంలో..

గండేపల్లిలో..

పెద్దాపురంలో..

కరపలో..

కిర్లంపూడిలో..

కోటనందూరులో..

కాజులూరులో..

నేటి నుంచి కిశోర వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

కిశోరి బాల బాలికలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి అందరూ కృషి చేయాలని ఎంపిడిఒ కర్రి స్వప్న కోరారు. పట్టణంలోని మండల కార్యాలయంలో నేటి నుంచి జూన్ 10 వరకూ మండల పరిధిలోని సచివాలయ మహిళా పోలీసులు, ఎఎన్‌ఎంలు, విఒలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ జిల్లా కోఆర్డినేటర్ రాణి, సూపర్‌వైజర్ మానసా దేవి తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ బాలల హక్కుల చట్టాలు, కౌమర్ బాల బాలికల సమస్యలు, పోషణ అవసరాలు పిల్లల సంరక్షణ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్యవివాహాల నిర్మూలన చట్టాలు, ఫోక్ చట్టం వంటి అంశాలపై అవగాహన కలిగించారు.

కార్టూ'నిజం'



టెన్త్ టాపర్స్‌కు కలెక్టర్ ఘన సత్కారం

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన భాష్యం విద్యార్థి యాళ్ల నేహాంజలి, పలువురు విద్యార్థులను కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి గురువారం సత్కరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

గొల్లప్రోలు పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో 594 మార్కులు సాధించి గొల్లప్రోలు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన పట్టణానికి చెందిన తోట పుష్పాంజలిని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఘనంగా సత్కరించారు. స్కూల్ హెచ్ఎం సిహెచ్.సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి బి.తనుశ్రీ 585 మార్కులతో మండల టాపర్‌గా నిలవడంతో పాటు, జిల్లా స్థాయి టాప్ టెన్‌లో స్థానం సాధించడంతో కలెక్టర్ పురస్కారంతో సత్కరించారు. విద్యార్థిని తల్లిదండ్రులు పాండు రంగారావు, లక్ష్మీప్రభను సత్కరించారు. హెచ్ఎం సాయిరామ కృష్ణను అభినందించారు.

పెద్దాపురం మండల ఫస్ట్ సాధించిన ద్వారంపూడి అంజన్ నూక సుబ్రహ్మణ్యంను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం శ్రీవల్లి, ఉపాధ్యాయులు సలాది భవాని ప్రసాద్, కామేశ్వరరావు, శాస్త్రి, నల్లంశెట్టి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం జగ్గయ్య చెరువులో బాదం మాధవరావు పాఠశాల విద్యార్థిని మరుకుర్తి శ్రీకీర్తన 587 మార్కులు సాధించడంతో కలెక్టర్ సత్కరించారు. పాఠశాల హెచ్ఎం ఎంఇఒ జి.శ్యామ్‌బాబు పాల్గొన్నారు.

రౌతులపూడి మండల టాపర్లుగా నిలిచిన కర్రి యశ్వంత్, గాది విజయను కలెక్టర్ సత్కరించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జెడ్‌పి చైర్మన్

8 మందికి కారుణ్య నియామక పత్రాలు ఒదజేత

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పని చేస్తూ ఆకస్మికంగా చనిపోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల వారసులు 8 మందికి వారి అర్హతలకు అనుగుణంగా కారుణ్య నియామక ఉత్తర్వులను జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు గురువారం అందజేశారు. ఏడుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. రికార్డు అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరుకి, ఒక డ్రైవర్‌కు జూనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసారు. ఈ ార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణరావు, జివిఎస్.రాంగోపాల్, ఆర్‌వివి.రమేశ్, పరిపాలనాధికారి విహెచ్‌ఎస్‌ఆర్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు ఆదిత్య కళాశాలలో శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారిచే శుక్రవారం రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సుకు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల వేదిక కానున్నది. ఈ నెల 2 నుండి 5 వ తారీఖు వరకు జరగనున్న ఈ సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు రానున్నారు. సదస్సులో రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు, సూత్రాలను, లక్ష్యాలను తెలియజేస్తారు. ప్రథమ చికిత్సపై అవగాహన, విపత్తుల నిర్వహణ, రోడ్ల భద్రత మాదకద్రవ్యాలతో ప్రమాదం, పర్యావరణ పరిరక్షణ, కెరియర్ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ వైడి.రామారావు తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లకు క్షేత్రస్థాయి సందర్శనలను కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్యకు ఆయన జయంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళులర్పించారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడారు. సుందరయ్య ఎంపీగా సుదీర్ఘకాలం పనిచేసి లోక్‌సభకు సైకిల్‌పై వెళుతూ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారని అన్నారు. పెళ్లి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజా సేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డు అని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. తండ్రి నుంచి వంశపారంపర్యంగా లభించిన యావదాస్తిని నిరుపేదలకు పంచిన గొప్ప మానవతావాది అన్నారు. అనంతరం సుబ్బారావు సౌజన్యంతో వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. అడబాల రత్న ప్రసాద్, పి.సుబ్బరాజు, ఎస్.శ్రీనగేష్, ఓమ్ నమశ్శివాయ, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్యకు ఘన నివాళి అర్పిస్తున్న సభ్యులు

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ పైనుంచి పడి జట్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ట్రాక్టర్ పై వెళ్తూ జారి పడి జట్టు కూలీ కార్మికుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని పదో మైలు రాయి సెంటర్ నుండి నక్కా వారి పేటకు గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ పై జట్టుకూలీగా పని చెస్తున్న కార్మికుడు కొప్పిశెట్టి శ్రీనివాస్ (49) గురువారం ప్రమాద వశాత్తు జారిపడ్డాడు. అతనిని హుటాహుటిన అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడు చింతల మెరక గ్రామస్తుడు. మృతునికి భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు. వీరు శ్రీనివాస్ సంపాదన పైనే అధారపడి జీవిస్తున్నారు.ఈ ఘటనపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ భీమరాజు

చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని పి గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు నగరం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెద్దాడ హైవే రోడ్డులో గురువారం ఆలమూరు మండలం కంద్రిగ పేట కు చెందిన వాసం సెట్టి వీరబాబు, గువ్వల చంద్రశేఖర్, పెదపల్లకు చెందిన కుడుపూడి నాగరాజు అను వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై నరసాపురం వెళుతుండగా నగరం ఎస్సై వారి సిబ్బంది కలిసి అనుమానంపై అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారు గతంలో నగరం, తాడేపల్లి గూడెం రూరల్, తడికలపూడి, ద్వారకాతిరుమల, దేవరపల్లి, దెందులూరు, పెరవలి, జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్ నేరాలలో పాల్గొన్నారు. వీరితోపాటు గుత్తుల సుభాష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారని, వీరు స్నాచింగ్ నేరాలతో పాటు మోటార్ సైకిల్ దొంగతనాలు కూడా చేశారని అన్నారు వీరి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్ వివిధ నేరాలలో దొంగిలించిన సుమారు 133 గ్రాముల బంగారం వస్తువులను నరసాపురం విక్రయించుటకు వెళు తుండగా మార్గమధ్యలో పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి వస్తువులను రికవరీ చేశామని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు పరారీలో ఉన్న నిందితుడను త్వరలో పట్టుకుంటామన్నారు. కొత్తపేట డిఎస్పి ఎస్.మురళీమోహన్ పర్యవేక్షణలో నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ ఆర్.భీమరాజు, సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ చైతన్య కుమార్, ఎస్ఐ పరదేశి, కానిస్టేబుల్స్ కష్ణ సాయి, శ్రీను, దుర్గాప్రసాద్, అర్జునరావు, సుధాకర్, బ్లేస్సన్‌లను ఎస్ పి అభినందించారు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గోపాలపురం

బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని బీమోలు గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక గత నెల 30వ తేదీ సాయంత్రం తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిందన్నారు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు 944079665, 9493007753 నెంబర్లకు సమాచారం అవ్వాలని కోరారు.

నిందితుని ఇంటిపై మృతుని బంధువుల దాడి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలం అచ్చుతాపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిన్న అంబేద్కర్ వీధిలో గత కొన్ని రోజుల క్రితం ఇంటి స్థలం విషయంలో ఏర్పడిన వివాదంలో కుక్కల నాని అనే వ్యక్తిని పేంటీ జాజి అనే వ్యక్తి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విదితమే. కుక్కల నాని కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో మతుని బంధువులు నిందితుడు పేంటీ జాజి ఇంటిపై దాడి చేసి ఇంటిలో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పేంటీ జాజిని కాలనీ నుంచి వెళ్లగొట్టే వరకూ మృతదేహాన్ని తీసుకు వెళ్ళమని బంధువులు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయగా పోలీసులు, మృతుని బంధువుల మధ్య ఘర్షణ వాతావరణ కూడా చోటు చేసుకుంది.

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న సభ్యులు

ఉగ్రదాడి మృతులకు సంతాపం

ప్రజాశక్తి - సామర్లకోట

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతులకు సంతాపం తెలుపుతూ సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మండల పాస్టర్లు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సామర్లకోట పట్టణంలోని బ్రౌన్ పేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద గల బెరాకా బాప్టిస్ట్ చర్చి వద్ద అధ్యక్షులు బిషప్ టి.బ్లెస్సింగ్ ప్రారంభించారు. అక్కడి నుండి మండల పరిధిలోని పాస్టర్లు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన బ్రౌన్ పేట సెంటర్ వరకు కొనసాగించి అక్కడ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూఉగ్రవాదులు చేసిన దాడులను తీవ్రంగా ఖండించారు. జి.జయబాబు, మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు సల్లూరి కల్యాణ్, నాయకులు జానీ మోజస్, కొండేపూడి రవిబాబు, కరుణ కుమార్, ఎ.జేమ్స్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణా తరగతులు

వేసవి శిక్షణా తరగతులు గురువారం పలుచోట్ల ఉత్సాహంగా నిర్వహించారు.. విద్యార్థులకు వివిధ అంశాల్లో అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ స్థానిక దుమ్ములపేట మున్సిపల్ పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని ఎంఇఒలు కెవివి.సూర్య నారాయణ, చెవ్వూరి రవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో క్రాఫ్ట్, ఆర్ట్, మ్యూజిక్, వ్యాయామం తదితర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. మొదటిరోజు శిక్షణ శిబిరానికి 40 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిఠాపురం గ్రంథపఠనం ద్వారా పొందిన విజ్ఞానం జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి దోహద పడుతుందని ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వి.రామకృష్ణ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేస్తూ, మంచి నీతి కథలు చెప్పారు. అనంతరం సంగీత ఉపాధ్యాయులు చక్రవర్తి విద్యార్థులకు దేశభక్తి గేయాలను నేర్పించారు. చిత్రాడ జెడ్‌పి హైస్కూల్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు విద్యార్థులకు చిత్రలేఖనం గురించి వివరిస్తూ విద్యార్థులకు డ్రాయింగ్‌లో మెళుకువలు నేర్పుతూ శిక్షణ ఇచ్చారు. ఈ వేసవి శిక్షణా తరగతులు జూన్ 6వ తేదీ వరకు జరగనున్నాయని వివిధ అంశాలలో నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు కార్యక్రమం ముగింపు రోజున బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని గ్రంథాలయాధికారి ఆర్.వెంకట రాము తెలిపారు.

కాకినాడలో శిక్షణా శిబిరానికి హాజరైన విద్యార్థులు

పెద్దాపురం స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం తెలుగు భాష విజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు జివి.వెంకట్రావు నామవాచకం, సర్వనామం, క్రియా విశేషణం, విభక్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిఇటి వి.లచ్చిబాబు విద్యార్థులకు అష్టాంగ యోగ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, బుల్లయ్య పాల్గొన్నారు. రామారావుపేటలో ఎసిటి సైన్స్ సెంటర్లో విద్యార్థులకు సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాసు ఆధ్వర్యంలో పలు ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. భౌతిక, రసాయన, జీవశాస్త్ర అంశాలపై విద్యార్థులు పలు ప్రయోగాలు స్వయంగా అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ సహాయకురాలు సునీత, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నిరాశ్రయులకు వైసిపితో ముప్పు : నల్లమిల్లి

ప్రజాశక్తి-కాకినాడ

మండలంలోని దోమాడలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి వైసిపి నేతలతో ముప్పు పొంచి ఉందని అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకష్ణారెడ్డి అన్నారు. గురువారం కాకినాడలోని బిజెపి జిల్లా కార్యాలయంలో రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణ రెడ్డి తనపై చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. 2021లో దోమాడలో నాలుగున్నర ఎకరాల్లో గోవిందరాజులు, రాహుల్ రెడ్డి లేఔట్ చేశారన్నారు. దీనికి అనుమతులు ఇచ్చి 45 సెంట్ల సామాజిక స్థలంగా రూ.4 లక్షల ఫీజు రుడాకు చెల్లించారన్నారు. అప్పటి ఎంఎల్ఎ నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి పట్టాలిచ్చారని తెలిపారు. నాలుగు నెలలుగా తనకేమీ తెలియకుండా ఆ బాధితులతో రహస్య సమావేశం నిర్వహించి ఆ బాధితులను తన స్వార్థానికి వినియోగించుకున్నారన్నారు. లేఔట్ యజమానులకు సూర్యనారాయణ రెడ్డికి బెడిసి కొట్టడంతో ఆ ఇళ్ళను కూల్చేందుకు ఆయనే కారణమయ్యారన్నారు. ఆ లేఔట్‌లో ఎవరూ స్థలం కొనవద్దని తాను ప్రచారం చేసిన సంగతిని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. సూర్యనారాయణ రెడ్డి హయాంలో ఎన్నో అక్రమాలు జరిగాయని కర్రి అరుణకుమారి, కోటిపల్లి కామాక్షి, పంపన ఆనందరావు ఆత్మహత్యలకు, దమ్ము శివయ్య ఆత్మహత్యాయత్నానికి ఆయన, అతని అనుచరులే కారణమన్నారు. నిరాశయులైన ఐదు కుటుంబాల వారు తనను కలిస్తే వారికి తప్పక న్యాయం చేస్తానని ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి తెలిపారు.

గ్రామాల్లో తాగునీటి కొరత రానివ్వం

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి కొరత రానివ్వబోమని ఎంపిడిఒ జె.రాంబాబు తెలిపారు. బుధవారం మండలంలోని దుగ్గుదుర్రు, కుయ్యేరు, కోలంక, పల్లిపాలెంలో ఎంపిడిఒ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ సిబ్బంది పూర్తిస్థాయిలో పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. పంచాయతీకి వచ్చే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. వేసవిలో పశువులకు తాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా నీటి తొట్టెల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తిస్తే నీటి తొట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. రైతులు తమ ప్రాంతంలో అవసరమైతే స్థానిక పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోతు వెంకటలక్ష్మి, వడ్డపాటి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శులు అనంతలక్ష్మి, రాజ్‌కుమార్, సుబ్బారాయుడు, మహాలక్ష్మి ఉపాధి హామీ పథకం ఇంజినీరింగ్ కన్సల్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

రమేష్‌కు అడ్వయిజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

ప్రజాశక్తి - పెద్దాపురం

దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్స్ విభాగంలో సేవలందిస్తున్న పివి.రమేష్‌కు అకడమిక్ అడ్వయిజర్ ఆఫ్ ఇయర్-2025 అవార్డు లభించింది. ఏప్రిల్ 30న విశ్వవిద్యా సమ్మేళనం-2025లో ఈ అవార్డును కేంద్ర జలశక్తి మంత్రి రాజ్య భూషణ్ చౌదరి, హైకమిషన్ కౌన్సిలర్ నీలేస్ కుమార్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు రమేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ.సర్వరామేశ్వరుడు, ఇఇ జెన్నీ బాబు, ఎఇ పెద్దకాపు పాల్గొన్నారు.

ఎంఆర్‌లో కొనసాగిన అథ్లెటిక్స్ శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ శిక్షణా శిబిరం గురువారం రెండవ రోజు పలు క్రీడాంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో గురువారం 60 మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కామిరెడ్డి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో మెయిన్ కోచ్ ప్రసాద్ రెడ్డి, కె.కొండలరావు, కె.వీరబాబు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ రక్షణకు అండగా పింఛన్లు

ప్రజాశక్తి - సామర్లకోట, కరప

కుటుంబంలో భర్త మృతి చెందడంతో కుటుంబ రక్షణకు అండగా నిలుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి నాయకులు చల్లా బుజ్జి అన్నారు. హుస్సేన్‌పురంలో సరిపల్లి చిన్న మహాలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య వెంకటలక్ష్మికి అధికారులు, కూటమి నాయకులు గురువారం పింఛన్ అందించారు.

కరప మండలంలో కొత్తగా మంజూరైన 166 పెన్షన్లు మే ఒకటో తారీఖున భర్త పెన్షన్ పొందుతూ చనిపోయిన వారి భార్యలకు కొత్త పెన్షన్లను మంజూరు చేసినట్టు ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు.

పిఠాపురం రూరల్ ఎస్ఐగా జాన్‌బాషా

ప్రజాశక్తి-పిఠాపురం

రూరల్ ఎస్ఐగా జాన్ బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన గుణశేఖర్ లంచం తీసుకుంటూ ఎసిబీకి పట్టుబడడంతో పట్టణ అదనపు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జాన్ బాషా రూరల్ ఇన్‌ఛార్జి ఎస్ఐగా వ్యవహరించేవారు. పూర్తి స్థాయి రూరల్ ఎస్ఐగా ఆయనను నియమిస్తూ ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నాగమ్మపేటకు చెందిన ఆకాశపు రమ సత్యశ్రీకి వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షలు చెక్కును గురువారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రమ సత్య శ్రీ కుటుంబ సభ్యులు రాజ సూరిబాబు రాజుకు తెలియజేయగా ఆయన ఎంఎల్ఎ చినరాజప్పతో మాట్లాడి ఈ సహాయం మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో రంధఇ సత్యనారాయణ, తూతిక రాజు, యాళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సత్యప్రభకు ఐదో స్థానంపై హర్షం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

తొలిసారి శాసనసభకు ఎన్నికై ఉత్తమ ప్రతిభ చూపిన ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఐదో స్థానం పొందడం హర్షించదగ్గ విషయమని ఎంపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఎంఎల్ఎ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జ్యోతుల పెదబాబు, ఎస్‌జివి.సుబ్బరాజు, బన ప్రసాద్, చిక్కాల లక్ష్మణరావు, పలివెల శ్రీను, నూకతాటి ఈశ్వరుడు ఉన్నారు.

బాస్కెట్‌బాల్ శిక్షణ ప్రారంభం

అమలాపురం : స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చిన్నారులకు కుడి పూడి గోపాలకృష్ణ గోఖలే మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ శిక్షణా తరగతులను గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు మే నెల చివరి వరకు ప్రతీ రోజు సాయంత్రం ఐదు గంటలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో కుడుపూడి బుజ్జి, సంసాని గంగాధర్, షకీలా, వెంకట్రావు, బాబి పాల్గొన్నారు.

ఘనంగా బుచ్చిమహేశ్వరరావు పుట్టినరోజు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం పాలను సాగిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గోపవరంలో గురువారం మాజీ ఎంపీ ఎజెవి బుచ్చి మహేశ్వర రావు పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు అభిమానుల మధ్య పుట్టిన రోజు కేక్ ను బుచ్చి మహేశ్వరరావు జ్ఞాన ఇందిర దంపతులు కట్ చేశారు. పుట్టినరోజు వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ఎంఎల్ఎ చినరాజప్ప గ్రామం లోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వ సామాజిక పింఛన్‌లు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం పాల్గొన్నారు

ఉద్యోగ విరమణ అనంతరమూ సంస్థకు సేవలు అందించాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఆర్‌టిసి ఉద్యోగులు విరమణ అనంతరం కూడా తమ వంతు సేవలు సంస్థకు అందించాలని ఏలేశ్వరం డిపో మేనేజర్ జివి.సత్యనారాయణ కోరారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన డ్రైవర్ జి.సత్యనారాయణను గురువారం ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగులకు కామా, మాత్రమే గానే ఫుల్‌స్టాప్ కాదన్నారు. సత్యనారాయణ సర్వీసులు ఎటువంటి రిమార్కులు లేకుండా అందరి మన్ననలూ పొందుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యుబిఎం.కుమార్, సిబ్బంది ఎవిఎస్.నారాయణ, జివి.రామారావు, శేఖర్, భీమన సూరిబాబు, కె.ప్రవీణ్, పిఎస్.రావు, కె.త్రిమూర్తులు, విజయ, అమ్ములు, అనురాధ తదితరులు ఉన్నారు.

రైల్వే స్టేషన్‌లో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడి గాలుల తీవ్రతను సిబ్బందికి, ప్రయాణికులకు వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కెవి.గిరి, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మహేష్, చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ చైతన్య, చీఫ్ పార్సిల్ సూపర్వైజర్ మోసిద్దిన్, జెఇ నాగార్జున, టిటిఐ అజీజ్, రమణ పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి-శంఖవరం

కత్తిపూడిలో వైసిపి నాయకుడు గాబు గంగ నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి నరసాపురం పార్లమెంటరీ పరిశీలికుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ గ్రామాల్లో శుభకార్యాల నిర్వహణకు అధిక వ్యయ ప్రయాసలకు గురి కాకుండా ఇటువంటి కల్యాణ మండపాలు ఉపయోగపడతాయని తెలిపారు

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-యు. కొత్తపల్లి

అర్హులైన వారు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించిందని కొత్తపల్లి తహశీల్దారు జి.చిన్నారావు తెలిపారు. గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్తే అర్హులైన వారు స్థలం కోసం దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు.

సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, పాల్గొన్న కార్మికులు

యానాంలో ఘనంగా మేడే

ప్రజాశక్తి - యానాం

యానాంలో సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా బైక్ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. యానాం పాత బస్టాండ్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యానాం టాక్సిక్ స్టాండ్, దొమ్మేటిపేట, తదితర సెంటర్లలో ఆయా సంఘాల నాయకులు జెండాను ఆవిష్కరించారు. యానాం పరిశ్రమల ప్రాంతమైన దొమ్మేటి పేట నుంచి యానాం వరుకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఆయా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో భవనిర్మాణ కార్మిక సంఘం యూనియన్ నాయకులు చిన్ని, చంటి, సుబ్రహ్మణ్యం, రైస్ మిల్ యూనియన్ నాయకులు దాసరి రాజు, సబ్బతి రాంబాబు, తిరికోటి శ్రీను మధుబాబు, రమణ, వర్మ, సోమరాజు, కె.శ్రీనివాస్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బైరామూర్తి, దుర్గారావు, సత్యనారాయణ లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏసు, తాళ్లూరు శ్రీనివాసరావు, అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), రాజమహేంద్రవరం

E.A. 143/2024
E.P. 23/2020
O.S. 415/2020

Between:
Madda Devadas, S/o. Lakshmana Rao, D.No. 3-181, Spinning Mill Colony, Lalacheruvu, Rajamahendravaram Rural. *-పిటిషనర్/ క్లెయిమెంట్*

AND

1. Yadavalli Venkateswara Rao, S/o. Ranga Rao, R/o. Bolleddupalem, Korukonda Mandal. *-డి. హెచ్. ఆర్./రెస్పాండెంట్*
2. Nandikolla Veera Raju, S/o. Chandra Rao, Nidasanametta Village, Mandapeta Mandal. *-జె.డి. ఆర్/ 2వ రెస్పాండెంట్*

ప్రకటన

పై తెలిపిన పిటిషనర్ పై కోర్టులో క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసినారు. సదరు క్లెయిమ్ పిటిషన్‌లో రెండవ రెస్పాండెంట్ అయిన నందికొళ్ల వీర్రాజు గారికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియచేయునది ఏమనగా, **ది. 07-05-2025వ తేదీన** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

బి.వి.రమణారావు
న్యాయవాది, రాజమహేంద్రవరం

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 298/2024

Between:
Plaintiff: Puli Durga Prasad
Defendants: Gadi Subrahmanyam and another

వాది తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. గాది సుబ్రహ్మణ్యం, S/o. సత్యనారాయణ, పురుషుడు, 36 సం॥లు, వ్యాపారం, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.
2. గాది శ్రీదేవి, W/o. సుబ్రహ్మణ్యం, స్త్రీ, 33 సం॥లు, గృహిణి, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు, పై నెంబరు దావా గ్రంథములో సమన్లు మరియు IA 2/2024 నందు నోటీసులు ఎన్నిసార్లు పంపించినను, మీకు సదరు సమన్లు మరియు నోటీసులు అమలుకానందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుటహాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసింది గాను అట్లు కాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.V.S. Prasad,
Advocate, Tanuku
Tanuku
Dt: 30-04-2025

CHANGE OF NAME

My Old name is DEEPAK MAKHIJA VARSHA. My New name and changed name is **VARSHA DARIRA** since today onwards, Iam calling as **VARSHA DARIRA.**

VARSHA DARIRA
D.No. 78-8-7, Beside e-Seva
Gandhipuram-2
Rajamahendravaram Urban
E.G.District, Pin: 533103

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 259/2021

Between:
Eddu Subbalaxmi ***...Petitioner***
AND
1. K.Shivananjappa Mahesh and Others ***...Respondents***
R-4: Eddu Satyavani, W/o. late Subbarao, D/o. Pothula Ramakrishna, Hindu, aged 32 years, Housewife, R/o. Adhivarapupeta, Ramachandrapuram Mandal, E.G.District (Proposed Respondent) ***...4th Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-5-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **బి.ప్రభాకరరావు**
01-5-2025 అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9440916878

In the Court of VII Addl. District Court, Peddapuram
O.S. 95/2016

Between:
Atla Saibabu and Others **-వాదులు**
Vs
Yarlagadda Sridhar and Others **-ప్రతివాదులు**

నోటీసు

To:
Yarlagadda Sravani, W/o. Veerraju, D.No. 2-111, Rayabupalapatnam, Peddapuram Mandal.

పై నెంబరు దావాలో మీరు 6వ ప్రతివాదై ఉన్నారు. మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకముగా సదరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఆదేశం ప్రకారము మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావా **ది. 05-5-2025వ తేదీన వాయిదా ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

K.V.RAYUDU
Advocate, Peddapuram
Cell: 92471 24466

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.V.O.P No.491/2023

దూదేకుల.ఫక్రుద్దీన్‌సాహెబ్ వగైరా ...అర్జీదారులు
-V/s-
దూలి.అప్పారావు వగైరా ... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3.వెంద్రపు.రామక్రిష్ణయ్య తండ్రి అబ్రహం, టిప్పరు డ్రైవర్, బేరింగ్ నెం.ఏ.పి.05 టి.యాక్స్.9777, ఇంటి. నెం.11-64, రెండవవీధి, వేమగిరి, కడియం, తూర్పుగోదావరి జిల్లా. ఏ.పి.533003.

పై నంబరు M.V.O.P లో దూదేకుల సమీర్‌హమీద్ 27-4-2023 వతేదిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినాడని అతనికి నష్టపరిహారం రూ.1,10,00,000/-లు, ఇందుపైన యం.వి.ఓ.పి కోర్టులో దాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 12-5-2025 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూల ముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 12-5-2025

వి.నాగలక్ష్మిదేవి,
ఏ.శ్రీనివాసభట్,
అర్జీదారుల పరం అడ్వకేట్లు
కర్నూలు.

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం
G.O.P. 37/2025
(In the matter of minor by name Yerra Eesha Sahasra, D/o. Yerra Komala Kalyan Raman, born on 11 October, 2020, Hindu, now aged about 4 1/2 years)

బిట్వీన్:
యర్రా కోమల కళ్యాణ్ రామన్ **-పిటిషనర్**
మరియు
1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య
2) పప్పుల వీరభద్రరావు
3) పప్పుల లక్ష్మి సరస్వతి ***-రెస్పాండెంట్లు 1 టు 3***

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు అయిన యర్రా కోమల కళ్యాణ్ రామన్ తన మైనరు కుమార్తె అయిన యర్రా ఈషా సహస్రను అతని కస్టడికి అప్పగించమని కోరుతూ రెస్పాండెంట్స్ అయిన 1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య, 2) పప్పుల వీరభద్రరావు, 3) పప్పుల లక్ష్మి సరస్వతి (పిటిషనర్ యొక్క భార్య మరియు అత్తమామలు) వార్లపై పైన తెలిపిన కోర్టులో గార్డియన్ ఓ.పి. పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్ **ది. 23-5-2025వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున సదరు విషయమును ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది. ఈ కేసులో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను.

S.N.MURTHY, Advocate
Rajamahendravaram, Cell: 9848357555

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 379/2025
O.S. No. 70/2023

మధ్య:
బొక్కా నాగమణి **-వాది**
మరియు
టు:
వనుము లక్ష్మి ప్రసన్న, భర్త: రవికుమార్, సంఘంపాలెం, కొత్తపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***-2వ ప్రతివాది***

ఈ దావాలోని షెడ్యూలు ఆస్తులు భాగ పంపిణీ కొరకు పై కోర్టులో వాది దాఖలు చేసినాడు. ప్రతివాదికి సమన్లు అందించు నిమిత్తం అనేకసార్లు ప్రయత్నములు జరిగినను కోర్టు వారు పంపిన సమన్లు 2వ ప్రతివాది తీసుకోకుండా కాలయాపన చేయుట వలన 2వ ప్రతివాది ఆక్షేపణ నిమిత్తం **ది. 18-6-2025వ తేదీకి వాయిదా వేసినారు.** గాన, ఆక్షేపణలున్న ఎడల పై వాయిదా రోజు పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల వాయిదా రోజు కోర్టు వారు ఎక్సుపార్టీగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సంసాని శ్రీనివాసరావు
అమలాపురం వాది తరపున అడ్వకేటు
01-5-2025 అమలాపురం, సెల్:8121316117

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
O.S. 11/2023

Between:
కొవ్వూరి వీర్రెడ్డి, వగైరా **-వాదులు**
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి, వగైరా **-ప్రతివాదులు**

To:
D-6: కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, S/o. వెంకటరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, డో.నెం. 1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

D-8: కొవ్వూరి ఈశ్వరరెడ్డి, S/o. సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందూ, వ్యాపారం, డో.నెం. 73-7-06/2, నారాయణపురం, రాజమహేంద్రవరం

D-9: మల్లిడి మంగా లక్ష్మి, W/o. వీర రాఘవరెడ్డి, హిందూ, గృహిణి, డో.నెం. 4-81, రాయవరం గ్రామం.

D-10: సత్తి వరలక్ష్మి, W/o. సత్యనారాయణరెడ్డి, అంకాలమ్మ, వయస్సు 50, హిందూ, గృహిణి, అంకాలమ్మ గుడి వద్ద, వై.ఎస్.ఆర్. వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

నోటీసు

మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 19-06-2025వ తారీఖున ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 9849564708